# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం | 19 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 7




## 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని మంత్రికి వినతిపత్రం అందజేత



**చండూరు, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** చండూరు మున్సిపల్ (మండల)కేంద్రంలో 30 పడకల ఆసుపత్రికి అనుమతి మరియు పక్కా భవనానికి నిధులు మంజూరు ఇప్పించగరలని ఆర్థిక, ఆరోగ్య శాఖా మంత్రి, హరీష్ రావు, రాష్ట విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిలను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సారథ్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, గంటి వెంకటేశం, కొండ్రెడ్డి యాదయ్య,చిలుకూరి రాధికాశ్రీనివాస్, మంచుకొండ కీర్తి సంజయ్ గార్లు పాల్గొన్నారు.

# విష కంపెనీలతో పచ్చని పల్లెలు ఆగం

- అనుమతి రద్దు చేయకపోతే హైవే దిగ్బంధం చేస్తాం –జాజుల
- లక్ష మందితో అసెంబ్లీని ముట్టడిస్తాం–చలమల్ల
- సంక్షేమ పథకాలే కాదు ప్రజా జీవనాధారం ముఖ్యం –నెల్లికంటి
- అఖిలపక్ష పాదయాత్రలో నాయకుల ఘాటు వ్యాఖ్యలు



**మునుగోడు ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** మునుగోడు మండల పరిధిలోని కిష్టపురం గ్రామంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీ రద్దు చేయాలంటూ మంగళవారం ఫార్మా వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులు మునుగోడు మండల అంబేద్కర్ చౌరస్తా నుంచి కిష్టాపురం గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విషపూరిత కంపెనీలతో పచ్చని పల్లెలు ఆగం చేయొద్దంటూ నినాదం చేస్తూ యాత్రను ప్రారంభించారు. ఈ యాత్ర ముగింపు తరువాత కిష్టాపురం గ్రామంలో ఫార్మా వ్యతిరేక కమిటీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అఖిల పక్ష నేతలు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విషపూరిత ఫార్మా కంపెనీ ఏర్పాటు జరుగుతే దాని నుండి వెలుబడిన విష వాయువులతో



పచ్చని పల్లెలు విషయంగా మారి తాగే నీరు పండించే పంట పీల్చే గాలి కలుషితమై ప్రజల ప్రాణాలను హరిస్తుందన్నారు. మూగ జీవాలు తినడానికి పశుగ్రాసం లేక విశ్వ బారిన పడి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుమతులను రద్దు చేయకపోతే హైవే దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు మండలం మొత్తం విష వాయువులు తిరిగి మానవ జీవన వ్యవస్థకి ముప్పు పొంచివుందనీ బ్రతకలేక ఇతర ప్రదేశాలకు వలస వెళ్లవలసి పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వంపై మండిపడుతూ ఫార్మా కంపెనీ వెంటనే రద్దు చేయకపోతే లక్ష మందితో అసెంబ్లీని ముట్టడిస్తామని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లికంటి సత్యం మాట్లాడుతూ విషపూరిత ఫార్మా కంపెనీలను ఇండస్ట్రియల్ ఏరియాలో నిలుపుకోవాలి ప్రజల జీవనాధారమైన పంట పొలాలలో కాదు అని సూచించారు. ఆది నుంచే మునుగోడు ప్రజలు ఫ్లోరోసిస్ తో అవస్థలు పడుతున్నారు. మిషన్ భగీరథ నీటితో ప్రజలు ఉపశమనం పొందాలనుకుంటే మళ్లీ ఫార్మా కంపెనీలను పెట్టి మునుగోడు ప్రజల పురాణాలతో చలగాటమాడుతున్నారని బాధను వ్యక్తపరిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారి ఆలోచించాలి సంక్షేమ పథకాలే కాదు ప్రజా జీవనాధారం కూడా ముఖ్యమే అని వెంటనే ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, జడ్పిటిసి నారబోయిన స్వరూప రాణి రవి ముదిరాజ్, బీఎస్పీ పార్టీ ఇంచార్జి అండోజు శంకరాచారి, అఖిలపక్ష నాయకులు జాజుల అంజయ్య గౌడ్, బూడిద లింగయ్య యాదవ్, వేదాంతం గోపీనాథ్, మిర్యాల వెంకన్న, గుర్రం సత్యం, జాజుల పారిజాత, బొలుగురి నరసింహ,సురిగి నరసింహ గౌడ్, తాటికొండ సైదులు, బొమ్మగోని అనిల్, పానుగంటి విజయ్, బూడిద మల్లికార్జున్, బొడిగ అశోక్, బోయ లింగస్వామి, పందుల హరీష్, పందుల వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాసంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీకెమెరాల ఆవశ్యకతను ప్రతిఒక్కరూ గుర్తించాలి

– ఎస్పీ రాజేంద్రప్రసాద్

**హుజూర్‌నగర్, ఏప్రిల్18 (మనంన్యూస్):** నేరాలను నియంత్రిచడంలో సీసీ కెమెరాల ఆవశ్యకతను ప్రతిఒక్కరూ గుర్తించాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు. పట్టణంలోని పోలీసు స్టేషన్‌లో రూ. 7.50లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన 40సీసీకెమెరాలను మంగళవారం ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... మారుతున్న సమాజ జీవిన విధానం పద్ధతులు, సాంకేతిక అవసరాల తో పాటు నేరాల సంఖ్య కూడా పెరుగుతుంది వీటిని నియంత్రిం చాలంటే ప్రతి పట్టణంలోని, ఇంట్లో, గ్రామాల్లో, షాపుల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డి, సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రైస్‌మిల్లర్స్, కిరాణ మర్చంట్, గోల్డ్ మర్చంట్, వెజిటబుల్ అసోసియేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## యాదాద్రి ఆలయం అద్భుతం

- కుటుంబ సమేతంగా యాదాద్రిని దర్శించుకున్న
- మంచు లక్ష్మి, మంచు మనోజ్ దంపతులు

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 18 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ యాదాద్రి యాదాద్రిని అద్భుతంగా నిర్మాణం చేశారని, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నామని మంచు లక్ష్మి మంచు మనోజ్ దంపతులు అన్నారు. మంగళవారం యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామి వారిని మంచు కుటుంబ సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం మంచు మనోజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని అన్నారు. మంచు లక్ష్మి చేపట్టిన టీచ్ ఫర్ చైల్ కార్యక్రమం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ను కలవడం జరిగిందని, టీచ్ ఫర్ చైల్ కార్యక్రమం ద్వారా 56 స్కూళ్లలో 3,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు.



# కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరం

## – ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి



**భువనగిరి ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం పేదింటి ఆడపడుచులకు వరం లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచుల కోసం కల్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్ పెద్దన్నల బాధ్యత తీసుకున్నాడని ఆయన అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. నేడు తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. రైతుబంధు దళిత బంధు రైతు బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ కె దక్కిందని ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి అన్నారు. చెక్కుల పంపిణీ తో పాటు పట్టుచీర ధోతి టవాల్ను తన సొంత నిధులతో ప్రతి లబ్ధిదారునికి అందజేశారు. అదేవిధంగా వలిగొండ పట్టణ అభివృద్ధి కోసం 12 కోట్ల 50 లక్షల రూపాయలను మంజూరు చేయించడం జరిగిందని, నిధులతో వలిగొండ పట్టణ కేంద్రంలో సెంటర్ లైటింగ్, డబుల్ రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలో నిర్మాణం కూడా ప్రారంభిస్తామని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తెలిపారు. ఐదు కోట్ల రూపాయలు వెచ్చించి వలిగొండ పట్టణంలో సిసి రోడ్లను వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. మండలానికి మరిన్ని నిధులు వెచ్చించి ఆదర్శ మండల కేంద్రంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమా బాల నరసింహ, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్ , యశోద భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

## రెండో రోజు సాగిన నిరవధిక సమ్మె



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18 ( జనం న్యూస్) :** దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఐకెపి వివో ఏ ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ నిర్వాహక సహాయకులు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరుకున్నాయి. సమ్మెలో భాగంగా సిఐటియు రైతు సంఘం ప్రతినిధులు తిరుపతి రామ్మూర్తి వీరేపల్లి వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ నిర్వాహక సహాయకుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు కప్ప లక్ష్మి, బంటు చంద్రకళ మాట్లాడుతూ వివో ఏ లను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పది లక్షల సాధారణ భీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని సెర్ఫ్ నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు గ్రామ సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వ్యక్తిగత ఖాతాలకు జమ చేయాలని వివోఏలపైన మహిళా సంఘాల ఒత్తిడి తగ్గించాలన్నారు ఎస్ హెచ్ జి లకు వి ఎల్ అర్ అభయాసం డబ్బులు చెల్లించాలని లైవ్ మీటింగ్స్ రద్దు చేయాలని అర్హులైన వివోఏ లను సీసీలుగా ప్రమోషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను కొనసాగిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు లక్ష్మీపార్వతి, జాను, నాగలక్ష్మి, సైలజ, రాజేశ్వరి, శౌరమ్మ, లక్ష్మణ్, మంగమ్మ, పుష్ప, నాగమణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాల ఏర్పాటును ప్రారంభించిన గ్రామ సర్పంచ్ నగేష్



**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 18 (మనం న్యూస్ ):** మండల కేంద్రం గాంధీనగర్ కాలనీ మరియు రాం నగర్ కాలనీ లలో విద్యుత్ తీగలు వ్రేలాడకుండా అదనపు మరియు కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, రాం నగర్ కాలనీ 7 వ వార్డులోని గాజుల వలీ ఇంటి దగ్గర నుండి కోల శ్రీను ఇంటి వరకు నూతనంగా సీసీ రోడ్డు పనులను సర్పంచ్ జన్నాయికోడె నగేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నగేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజాప్రతినిధుల మరియు అఖిల పక్ష నాయకుల అధికారుల నుండి సహకారం మరింత ఉంటే మరిన్ని అభివృద్ధి పనులను చేయగలుగుతానని అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవిత ఇంద్రా రెడ్డి,పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, కో ఆప్షన్ మెంబర్ యాస లక్ష్మారెడ్డి, పంచాయతీ కార్యదర్శి తుమ్మల ఆనంద్, వార్డు సభ్యులు వరికుప్పల శేఖర్, లోడి నాగలక్ష్మి, కోరే మల్లేశం, ఎలిమినేటి మురళి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సీపీఐ నాయకులు సుల్తాన్ పురుషోత్తం, మాజీ దేవాలయ చైర్మన్ దొంతరబోయిన భాస్కర్, ఎద్దు వెంకటేశ్వర్లు, దిగోజు నర్సింహా చారి, పైళ్ళ దామోదర్ రెడ్డి,పాశం వెంకట్ రెడ్డి, ఎలగందుల శ్రీను, యాస వెంకట్ రెడ్డి,బండారు కనకయ్య, మందడి వెంకట్ రెడ్డి, పరకాల రాంబాబు, నాతి చంద్రయ్య, విద్యుత్ సిబ్బంది లైన్ మెన్ గొడిశాల వెంకన్న, జూనియర్ లైన్ మెన్ జన్నాయికోడె మురళి, శాంతి,గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంఎల్ఏ రేపాకుల శ్రీనివాస్ ఐకెపి తనిఖీలు



**మాడుగుల పల్లి ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ) :** మండల పరిధిలోని కుక్కడం గ్రామంలో మాజీ ఎంఎల్ఏ రేపాకుల శ్రీనివాస్ ఐకెపిలు తనిఖీ చేయడం జరిగింది. మాడుగులపల్లి వివిధ ఐకెపి కేంద్రాలలో ధాన్యం కొనుగోలు విషయంలో ఏ ఒక్కరూ రైతు నష్టపోకూడదు ధాన్యం ప్రకారం రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఐకెపిలో ధాన్యం తోలుకొచ్చి సుమారుగా వారం పది రోజులు అవుతుంది కనీసం రైతులకు మంచినీటి సౌకర్యం లేదు లేడీస్ కి టాయిలెట్స్ సౌకర్యాలు లేవు రైతులకు కనీస వసతులు కలిపి ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల విషయానికెళ్తే రైతులను చాలా మభ్యపెడుతున్నారు అని పేర్కొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**త్రిపురారం, ఏప్రిల్ 18(మనం న్యూస్) :** త్రిపురారం మండలంలోనీ పెద్దదేవలపల్లి గ్రామంలో సంఘ బంధం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బహనూతల నరేందర్ జెడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్ ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి స్థానిక సర్పంచ్ ఠాగూర్ బాలరాణి బాయ్ రాజారాం సింగ్ ఎంపిటిసి అంబటి రాము పిఏసిఎస్ వైస్ చైర్మన్ గుండబోయిన వెంకన్న నిడమానూరు మార్కెట్ డైరెక్టర్ ధైద రవి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ గుండెబోయిన రామయ్య, ఏపిఎం అశోక్ కుమార్ దేవి సింగ్ సంఘ బంధం అధ్యక్షురాలు ఠాగూర్ యశోద భాయ్ మేకల అరుణ ట్యాబ్ ఆపరేటర్ కళ్యాణి బుక్ కీపర్ కొల్లి యాదమ్మ వివిధ రైతులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫాల అందజేత



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18(మనం న్యూస్) :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఈరోజు పట్టణంలోని వివిధ వార్డులలో ముస్లిం సోదరులకు ఎన్.బీ.ఆర్ ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫాలను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ తో కలిసి ఎన్.బీ.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్దార్థ అందించారు. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మక్దూం పాషా, కౌన్సిలర్లు ఇలియాస్, ఉదయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# 11వ రోజు బి ఎల్ ఆర్ హాత్ సే హాత్ జోడో యాత్ర



**మిర్యాలగూడ, ఏప్రిల్ 18(మనం న్యూస్) :** మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్. నిర్వహిస్తున్న 2వ విడత హాత్ సే హాత్ జోడో యాత్ర మంగళవారం నాడు 10వ రోజు బాధలపురం గ్రామంలో ప్రారంభమైంది. అవంతిపురం, సుబ్బారెడ్డి గూడెం మీదగా అలగడప గ్రామానికి చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత, సురేష్ , బాల సైదులు, ఉపసర్పంచ్ పట్టేం శ్రీను , తిప్పన రవీందర్ రెడ్డి , కృష్ణారెడ్డి, ఆదాబ్ సైదులు , సర్పంచ్ చెన్నబోయిన శ్రీను, ఉప సర్పంచ్ నాగరాజు , సర్పంచులు, ఎంపీటీసీ లు , జడ్పీటీసీ లు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్. బ్రదర్స్ పాల్గొన్నారు .

# హత్ సే హత్ జోడో యాత్రకు విశేష స్పందన..

## యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం : బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట,ఏప్రిల్ 18 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని టిపిసిసి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి బీర్ల ఐలయ్య అన్నారు.. యాదగిరిగుట్ట పట్టణంలో సాగుతున్న హాత్ సే హాత్ జోడోయాత్ర కు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని అన్నారు. హాత్ సే హాత్ జోడోయాత్రలో భాగంగా నల్ల పోచమ్మ వాడ,గాంధీనగర్, మార్కెట్ యార్డ్,అంగడి బజార్, బీసీ కాలనీలో బీర్ల ఐలయ్యకు ఘన స్వాగతం లభించింది. ప్రజలు కాలనీవాసులు తమ సమస్యలను ఐలయ్యకు విన్నవించుకున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మీకు అండగా ఉంటానని, నేను రాజకీయ నాయకుడిని కానని ప్రజాసేవకుడునని ప్రజలకు విన్నవించాడు. ఈ యాత్ర లో ప్రతి ఒక కుటుంబాన్ని కలుస్తూ సమస్యలనుతెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యాదాద్రి కొండపైన ఉద్యోగాలల్లో స్థానిక నిరుద్యోగులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు.పట్టణ బస్టాండు యధావిధిగా కొనసాగిస్తామని. ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకుంటామని అన్నారు.కొండపైకి ఆటోలను అనుమతిస్తామని తెలిపారు.ఆనాలోచితంగా పట్టణంలో నిర్మాణం చేసిన బ్రిడ్జిలు తొలగిస్తామని అన్నారు.కొండపైన, కొండక్రింద షాపులను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.పట్టణానికి పూర్వ వైభవమ్







రావాలి అంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.అభివృద్దిలో నష్టపోయిన వారికి ఇంటి స్థలాలు, షాపులు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుంటామని పట్టణంలో ఇండోర్,అవుట్ డోర్ స్టేడియాన్ని అన్ని సౌకర్యాలతో నిర్మాణం చేస్తామని తెలిపారు.పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు.12 వార్డుల్లో నూతన డ్రైనేజిల, రోడ్లు నిర్మాణం చేసి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అధికారమందిస్తే సబ్బండ వర్గాలను అన్ని రకాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కానుక బాలరాజు గౌడ్ పట్టణ అధ్యక్షులు బంధారపు బిక్షపతి గౌడ్, యాదగిరిగుట్ట కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గుండు నరసింహ, గుడ్ల నరేష్ గుండ్లపల్లి కరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ఆత్మకూరు(ఎం), ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** కూర్లేళ్ల గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులు దొంతబోయిన మంజూల వెంకటయ్య, భాషబోయిన లలిత వెంకటయ్య , ఎల్లంకి ఇందిరమ్మ సాయిలు , నార్కట్ పల్లి అండాలు మత్యగిరి గ్రామ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ లకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో,వైస్ ఎంపీపీ భాషబోయిన పద్మ పాపయ్య యాదవ్, ఆర్ ఐ చిప్పలపల్లి యాదగిరి,గ్రామ పంచాయతీ కార్యదర్శి గుర్రం వినోద్,జనరంజన్, గ్రామ కోఆప్షన్ మెంబర్ భాషబోయిన రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూర్లేళ్ల రమేష్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బెజ్జంకి బిక్షం,రైతుసంఘం మండల అధ్యక్షులు పుట్ట నర్సిరెడ్డి, గ్రామ



రైతు కోఆర్డినేటర్ కొత్తోజు యశ్వంత్, గ్రామశాఖ సెక్రటరీ జనరల్ గడ్డం అశోక్,మండల నాయకులు మోతె యాదిరెడ్డి, ,గ్రామస్థులు భాషబోయిన వెంకటయ్య, దొంతబోయిన వెంకటయ్య,బోయిని నర్సింహ,నార్కట్ పల్లి మత్యగిరి, తదితరులు పాల్గొన్నారు.

# మలుపులు........ప్రమాద పిలుపులు

## ......హైవేపై పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు

## .....ప్రయాణికులకు శాపంగా మారిన మూల మలుపులు

**చింతపల్లి ఏప్రియల్ 18(మనం న్యూస్):** సాగర్-హైదరాబాద్ ప్రధాన రహదారి పూర్తిగా మూల మలుపులతో నిండి ఉంది. ఈ రహదారి గుండా నిత్యం వేలాది వాహనచోధకులు ప్రయాణిస్తున్నారు. రహదారి మలుపుల వద్ద ప్రమాద నివారణకు సంబంధించి సూచికలు-హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనచోధకులుప్రమాదాల భారిన పడుతున్నారు.



**...మలుపులు ఎక్కడెక్కడ అంటే............**

చింతపల్లి మండల కేంద్రానికి వెళ్లే దారిలో పోలేపల్లిరాంనగర్ నుంచి కుర్మేడ్వైపుకు వెళ్తుండగా మలుపు ఉంది.కుర్మేడ్గేట్ నుంచి అన్నబోయినపల్లి గేట్ మీదుగా వింజమూర్ నుంచి చింతపల్లికీ వెళ్లే దారిలో మూల మలుపులు అతి ప్రమాదకరంగా దర్శన మిస్తున్నాయి. మలుపుల వద్ద కనీసం సూచికలు-స్పీడ్ బ్రేక్స్ ఏర్పాటు చేయలేదు. దీంతో పాలు చింతపల్లి నుంచి కొండమల్లేపల్లి మీదుగా సాగర్ వరకు అతి ప్రమాదకరంగా మూల మలుపులున్నాయి. నెలకు 10 ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల్ల పోలేపల్లిరాంనగర్ గేట్ సమీపంలో కారు బోల్తాపడింది. ఈ ఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో పాటు హైవేపై వెళ్తున్న బైక్ను కారు ఢీకొట్టింది. ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదాల నివారణకు ఎంబంధించి సూచికలు బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవానికి విరాళం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 18 (మనం న్యూస్):** ఆత్మకూరు (ఎం) పట్టణ కేంద్రంలో త్వరలో నిర్వహించనున్న బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవాల కార్యక్రమానికి మాజీ సర్పంచ్ డా. రచ్చ వాసుదేవ్ మరియు వారి కుమారులు రచ్చ కిరణ్, కిషన్, లెనిన్, శ్యామ్ లు రూ. 51,116 విరాళాన్ని గ్రామ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ చేతులకు మంగళవారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి విశేష సేవలు అందించిన మాజీ సర్పంచ్ రచ్చ వాసుదేవ్ బొడ్రాయి నాభి శిల ప్రతిష్ఠాపన ఉత్సవ కార్యక్రమానికి 51,116 రూపాయల విరాళం ఇవ్వడం సంతోషంగా ఉందని, ఉత్సవాల సమయంలో కూడా భాగస్వాములై తగు సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు సుల్తాన్ పురుషోత్తం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం, కందారపు శ్రీశైలం, ఎలగందుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# పేకాటస్థావరంపై దాడి

**మాడుగులపల్లి ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** పేకాట స్థావరంపై పోలీసుల దాడి నాలుగు సెల్ ఫోన్లు 16 20 రూపాయలు స్వాధీనం నలుగురు అరెస్టు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం కుక్కడం గ్రామ శివారు గల ఊరా చెరువు కట్ట కింద చెట్ల పొదల్లో పేకాట ఆడుతున్నారని విశ్వసనీయమైన సమాచారం మేరకు ఎస్సై తన సిబ్బందితో కలిసి ప్రదేశంపై దాడి చేయగా ఒకడానికి గ్రామానికి చెందిన నల్లగంతుల శంకర్ సన్నాఫ్ బంగారి, వల్లపూదాస్ మహేష్ సన్నాఫ్ శ్రీనివాస్, పుట్ట నాగరాజ్ సన్నాఫ్ సైదులు, మహమ్మద్ నజీర్ సన్నాఫ్ బషీర్ , మొత్తం నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కైగూరి నరేష్ తెలిపారు.

# గౌడుకొండ్ల అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాశన

**చింతపల్లి ఏప్రియల్ 18(మనం న్యూస్):** చింతపల్లి మండలంలోని గౌడుకొండ్ల అంగన్వాడీ కేంద్రం-1, ధైర్యపూరి తండా అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జ్ఞానేశ్వరి, సుగుణ, టీచర్లు లీలావతి, సంతోష, పాల్గొన్నారు.



# ఐకేపీ వీవోల నిరవధిక సమ్మె

**చింతపల్లి ఏప్రియల్ 18(మనం న్యూస్):** చింతపల్లి మండల కేంద్రంలో ఐకేపీ వీవోలు నెలసరి వేతనం పెంచి ఉద్యోగభద్రత కల్పించాలని కోరుతూ మండల పరిషత్ కార్యాలయం వద్ద మంగళవారం నిరవధిక సమ్మె పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ(వీవోలు) ఉద్యోగస్థులు మాట్లాడుతూ..... గ్రామ సంఘం గ్రేడింగ్తో సంబంధం లేకుండా ప్రతి నెల కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీవోలపై మహిళసంఘాల వత్తిడి ఎక్కువగా ఉన్నందున్న ఎస్హెచ్జీలకు, వీఎల్ఆర్లకు అభయహస్తం డబ్బులు చెల్లించాలన్నారు.అర్హులైన వీవోలను గుర్తించి వారిని సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని వారు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జే.శంకరమ్మ, సందపట్ల విజయరాణీ, ఎస్.మేఘమాల, కే.కవిత, పీ.బేబి, శ్రీలత, ఆర్.పావని, ఎం.అశ్విని, ఎం.జంగయ్య, కే.శ్రీనివాస్, పీ.సరస్వతి, ఐ.ధనలక్ష్మి, ఎస్.నిర్మల, కే.సులోచన, ఎస్.కవిత, ఆర్.సరిత పాల్గొన్నారు.




# మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

**చింతపల్లి ఏప్రియల్ 18(మనం న్యూస్):** మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సోసైటీ డైరెక్టర్ తిరుమణీ పాపయ్య అన్నారు. చింతపల్లి మండలంలోని తీదేడు(వెంకటంపేట) గ్రామంలోని ముస్లీం సోదరులకు మంగళవారం తిరుమణీ పాపయ్య ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోబీఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు సీమర్ల శ్రీనుయాదవ్, మర్రు శ్రీనివాస్రావు, తిరుమణీ రవి, మైనార్టీ సోదరులు షేక్ సిద్ధిక్, ఎస్.కే.బాబా, మహబూబ్, అలి, చిన్న మోగులాన్, మోగాన్, పాల్గొన్నారు.



## ఎండి హమీద్‌ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన డాక్టర్ అంజి యాదవ్

**కోదాడ, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులపై నేరుగా కార్పొరేట్ వైద్యశాలలో సత్వరం వైద్యం అందించాలని బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెబోయిన అంజి యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ పట్టణంలోని నయా నగర్ లో వృత్తిపరంగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా , ప్రవృత్తి పరంగా జర్నలిజం నిర్వహిస్తున్న ఎండి హమీద్ గుండె సంబంధిత వ్యాదికి గురై అనారోగ్యానికి గురయ్యారు.కాగా హైదరాబాదులో గుండెకు శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉండడంతో కోదాడ లో వారి నివాసానికి చేరుకున్నారు. కాక విషయం తెలుసుకున్న అంజి యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను విచారించారు. ఎటువంటి ఆందోళనలు చెందకుండా మానసిక ప్రశాంతతతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇచ్చినప్పటికీ వాటిని కార్పోరేట్ వైద్య శాలలు అనుమతించకపోవడం బాధాకరం అన్నారు.మద్య తరగతి ఉద్యోగులు లక్షలు



వెచ్చించి వైద్యం చేయించు కోవడం కష్టం తో కూడుకున్న విషయం అన్నారు. అనంతరం ఉపశమనం గా 5000ల నగదును ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తోట కమలాకర్,కతివాల వెంకన్న,మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : టిడబ్ల్యూజేఎఫ్

**భువనగిరి, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
రాష్ట్ర వ్యాపితంగా గల అర్హులైన జర్నలిస్టులకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య – టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర తాత్కాలిక అధ్యక్షులు పిల్లి రామచందర్ కోరారు. మంగళవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు పేరబోయిన నర్సింహులు అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడకముందు జర్నలిస్టులకు అనేక హామీలు ఇచ్చిందని వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు మరవడమే గాక ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం జరుగుతుందని విమర్శించారు.దశాబ్దాల కాలంగా జర్నలిజం లో కొనసాగుతూ అద్దె ఇళ్లలో జర్నలిస్టులు కిరాయిలు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే ఇచ్చిన హామీ ప్రకారం ఇండ్ల స్థలాలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల జలంధర్ సంఘీభావంగా హాజరైన కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి పొత్నక్ ప్రమోద్



కుమార్,పీసీసీ మెంబర్ తంగేళ్ళపల్లి రవి కుమార్ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కైరంకొండ వెంకటేశం వై ఎల్ ఎం ఎస్ బ్యాంక్ డైరెక్టర్ చల్లగురుగుల రఘుబాబు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నాయకులు ఉపేంద్ర చారి జిల్లా ఉపాధ్యక్షులు పాక జహంగీర్, దాసి శంకర్,కోశాధికారి ఎండీ రఫీ ,జిల్లా కమిటీ సభ్యులు ఎలుగల కుమారస్వామి పటేల్ ,దేశిరెడ్డి వెంకట్ రెడ్డి , పల్లెర్ల కుమార్, ఉస్మాన్ షరీఫ్ ఎల్లంల వెంకటేశం చింతల శివ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం

**భువనగిరి, ఏప్రిల్ 18 (మనం న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐకెపి కొనుగోలు కేంద్రాల ద్వారా యాసంగీ (రభీ) –2022–23 సంవత్సరానికి ఏర్పాటు చేస్తున్న ( 87) వరి ధాన్యం కోనుగోలు కేంద్రాల కమిటి సభ్యులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వరి ధాన్యం కోనుగోలు కేంద్రములో కమిటి సభ్యులు మరియు సిబ్బంది పాటించవలసిన కట్టుబాట్లు, పద్ధతులను తెలియజేయడం జరిగినది. ఇట్టి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి అసౌకర్యము కలగకుండా సీరియల్ ప్రకారము కాంటాలను వేయాలని ఆయన ఆదేశించారు. రైతులు కూడా ప్రభుత్వం ద్వారా వరిధాన్యాంకి చెల్లిస్తూన్న మద్దతు ధర అ గ్రేడ్ రకానికి రూ.2,060, ఆరకానికి రూ.2,040 చెల్లిస్తున్నందున ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమానాల ప్రకారం వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చి మంచి ధరను పొందవలసినదిగా తెలియజేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో మంచి నీటి సౌకార్యము, టెంట్ల వసతి కల్పించాలని తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి యం.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతు రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు భూమి పట్టాదారు పాసు పుస్తకం, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకం, ఆధార్ కార్డులను వరి ధాన్యాన్ని తూకం వెయ్యక ముందే కొనుగోలు కేంద్రాలలో సమర్పించి సకాలములో వరి ధాన్యాన్నికి రావలసిన డబ్బులను పొందవలసినదిగా తెలియజేయడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో డి సి ఎస్ ఓ శ్రీనివాస్ రెడ్డి , బియ్యం సివిల్ సప్లయర్స్ గోపి క్రిష్ణ , అడిషనల్ డి ఆర్ డి ఓ జోజప్ప , డిపిఎం సునిల్ రెడ్డి, వివిధ మండలాల ఏపిఎం లు, సీసీలు మరియు ఐకెపికి చెందిన (87) కేంద్రాల వరి ధాన్యం కోనుగోలు కమిటి సభ్యులు పాల్గొన్నారు.




## నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా అక్కిరాజు రజనీకాంత్ నియామకం

**కోదాడ, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా చైర్మన్ మన్నె సతీష్,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ పెట్టం నల్లగొండ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జీ గా సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అక్కిరాజు రజనీకాంత్ ను ఇంచార్జీ గా నియమిస్తూ నియామక పత్రాన్ని విడుదల చేశారు.దీనికి సహకరించిన నల్లగొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఉత్తమ్ పద్మావతికి,టిపిసిసి డెలిగేటు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానని,తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

**నాగార్జునసాగర్, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**



ఏప్రిల్ తొమ్మిదో తారీఖున మహబూబ్ నగర్ లో జరిగిన రాష్ట్ర స్థాయి జూనియర్ సబ్ జూనియర్ సెలక్షన్స్ నందు సాగర్ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. జూనియర్స్ నందు బి రాజీవ్ డి వినయ్ వి కృష్ణవేణి సబ్ జూనియర్ నందు పి నాగరాజు జె శుష్ల విరాజ్ ఎండి సుభాన్ ఎంపికయ్యారు. జూనియర్ క్రీడాకారులు ఈనెల 20 నుండి 23 వరకు సబ్ జూనియర్స్ క్రీడాకారులు ఈనెల 25 నుంచి 28 వరకు ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు వెళ్లనున్నారు వీరిని ఎస్ఐ రాంబాబు హెచ్ఎం సుందరి అలాగే నల్లగొండ నెట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ జె కిరణ్ కుమార్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు అభినందించారు.

## రైతులకు అండగా సీఎం కేసీఆర్

### – ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**నకిరేకల్, ఏప్రిల్ 18 (మనం న్యూస్):**



రైతులు పండించిన నాణ్యమైన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. అన్నదాతకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు నకిరేకల్ మండలం నోముల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మాద ధనలక్ష్మి,నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, సోమ యాదగిరి,రాచకొండ శ్రావణ్,బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## బిర్లా ఐలయ్య సహకారంతో వీధిలైట్ల పంపిణీ



**గుండాల, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఐలయ్య సహకారంతో మండలంలోని పెద్ద పాఠశాల గ్రామంలో మంగళవారం రోజున వీధిలైట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీటీసీ కొర్ని నరేష్ ఉపసర్పంచ్ రవికుమార్ విశాలాక్ష్మి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్18(మనం న్యూస్):** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని వేల్పుచర్ల, సూర్యనాయక్‌తండా, లోయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు ధర పొందాలన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఆయా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శశిధర్‌రెడ్డి, ఎంపీఎం మల్లేష్, సర్పంచ్‌లు ఖమ్మంపాటి కర్ణాకర్, లునవత్ స్వాతిరవీందర్‌నాయక్, జాల నర్సయ్య, ముగులోతు మాణిక్యం, ఎంపీటీసీ బొడ్డు భద్రమ్మరామలింగయ్య, మార్కెట్ కమిటి డైరెక్టర్ ఖమ్మంపాటి నరేష్, ఉపసర్పంచ్‌లు, గ్రామశాఖ అధ్యక్షుడు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలంటు సంతకాల సేకరణ

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 18 మనం న్యూస్:** అర్హులైన జర్నలిస్టులందరికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఇండ్ల స్థలాలలను కేటాయించాలని తెలంగాణ వర్కింగ్ పెడరేషన్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఐతగాని రాంబాబు గౌడ్, పాల్వాయి జానయ్యలు అన్నారు. ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో సంఘాలకు అతీతంగా వర్కింగ్, అర్హులైన జర్నలిస్టుల అందరికి ఇండ్ల స్థలాలు కేటాయించి, ప్రభుత్వమే వాటిని నిర్మించి ఇవ్వాలని సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...... స్వరాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి కావోస్తున్న నేటికి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసిన పాత్రికేయుల పరిస్థితి నేడు అగమ్యగోచరంగా తయారు అయిందని, ముఖ్యంగా కనీసం నివసించేందుకు స్వంత ఇళ్లు లేదని, అద్దె ఇండ్లలోనే జీవితాన్ని గడుపుతున్నారని పేర్కోన్నారు. ఉద్యమ సమయంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన వాగ్ధానం ప్రకారం వెంటనే నివాసాలు ఏర్పాటు చేసి ఇవ్వాలని, అదేవిధంగా హెల్త్ కార్డులు, ఇన్స్‌రెన్స్‌ల వంటివి కల్పించాలని, దీంతోపాటు ఇప్పటికే కొంతమంది అక్రిడేషన్ కార్డులు అందని వారికి వెంటనే కార్డులను జారీ చేయాలని కొరారు. ఇటివల పాత్రికేయులపై రాజకీయ నాయకులు, అధికారులు కొందరు భౌతిక దాడులకు సైతం దిగుతున్నారని విమర్శించారు. నిజాన్ని నిర్భయంగా రాసి ప్రభుత్వానికి క్షేత్ర స్థాయిలో జరుగుతున్న అవినీతి అక్రమాలను బయటకు తెచ్చే సందర్భంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని, దీనికోసం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక



చట్టం తెవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికూడా పాత్రికేయ వృత్తి నుండి వచ్చినవారే కనుక జర్నలిస్టుల బాధలు అర్థం చేసుకుంటారని, వెంటనే తన నియోజకవర్గ కేంద్రంలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికి యూనియన్లకు అతీతంగా ఇంటి స్థలాలు, వాటి నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు పెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు బుక్క రాంబాబు, ఈ సంతకాల సేకరణలో పాల్గోన్న జర్నలిస్టులు లింగాల సాయి, పాలారపు శ్రీనివాస్, తండు నాగేందర్, గట్టు ఆశోక్, బుక్క ఉపేందర్, సైదులు, పక్కీరు సైదిరెడ్డి, బ్రహ్మాచారి, శరత్‌కూమార్, ఊట్కూరి రవీందర్, దేగల జనార్ధన్, సత్య సైదులు, రాపర్తి మహేష్, మధు, బిక్షం, చల్లా రామారావు, మారయ్య, చందన్, రాజు, ఫణీంద్ర, బూర వెంకన్న, గౌసుద్దీన్, నజీర్, ఆసీఫ్, దుర్గం వెంకటయ్య, సుమన్, నాగరాజు, నర్సయ్య, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**తిరుమలగిరి ఏప్రిల్ 18 మనం న్యూస్:** మండల పరిధిలోని రాఘవపూరం గ్రామంలో సెల్ఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం స్థానికి ఎంపిపి స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చి ప్రభుత్వ మద్దతు ధర రూ.2060 ను పొందాలని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దూపాటి అంజలి, వైస్ఎంపిపి బొడ్డు సుజాత, గ్రామ సర్పంచ్ ధరావత్ మహేష్, తహసిల్ధార్ రమణా, ఎపిఎం సైదయ్య, వార్డు సభ్యులు,



రైతులు తదితరులు పాల్గోన్నారు.

# మల్యాల సైదులు మృతికి పలువురు నివాళులు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్18(మనం న్యూస్):** జాజిరెడ్డిగూడెం మండలం లోయపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త మల్యాల సైదులు ఆనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్‌లు పూలవమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు రామలింగయ్య, సర్పంచ్ గుగులోతు మాణిక్యం, ఉల్లేందుల వీరస్వామి, గ్రామశాఖ అధ్యక్షుడు గాదరి జానయ్య, వెంకట్‌రెడ్డి, లింగయ్య, రాంమ్మూర్తి, సత్తయ్య, నాగునాయక్ తదితరులు ఉన్నారు.



# ముస్లిం సోదరులకు దుస్తులు పంపిణి



**తిరుమలగిరి, ఏప్రిల్18(మనం న్యూస్):** మండలంలోని వెలిశాల గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ సందర్భంగా సర్పంచ్ ఆకుల వీరయ్య మంగళవారం దుస్తువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కువమార్ ఆదేశాలతో గ్రామంలోని అన్ని ముస్లిం కుటుంబాలకు దుస్తువులుఅందించమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మతాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలకు పండుగ సందర్బంగా దుస్తువులను అందజేస్తుందని చెప్పారు. బతుకమ్మ సందర్భంగా హిందువులకు, క్రిస్టియన్స్ పండుగకు క్రైస్తవులకు, రంజాన్‌కు ముస్లింలకు దుస్తువులను అందజేస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌దే అన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దూపటి రవి, మండల కోఆప్షన్ మెంబర్ మౌలాన ఆజాద్, బత్తిని సురేష్, మత పెద్దలు మొలిసాబ్, భవాని, జాకీర్, వలి, పాష, హుస్సేన్, మౌలానా పాల్గొన్నారు.

# 14వ వార్డులో కంటి వెలుగు శిబిరం



**తిరుమలగిరి, ఏప్రిల్18(మనం న్యూస్):** 14వ వార్డు జంగాల కాలనీలో బిలీవర్స్ చర్చియందు 2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపాలిటి వైస్ ఛైర్మన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కంటి చూపు మందగించిన వారికి శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఆపరేషన్లు మందులు కంటి అద్దములు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీను, వార్డు కౌన్సలర్లు పొన్నం రాజ్యలక్ష్మి, సీహెచ్‌వో మాలోతు బిచ్చునాయక్, మహేశ్వరం సందీప్‌నేత, కందుకూరి లక్ష్మయ్య, పాస్టర్ ప్రభుకుమార్, సంద్యారాణి, ప్రవళిక, నర్సింహ్మారెడ్డి, శ్రీలత, పూర్ణశేఖర్, విజయ్, ధనమ్మ, వార్డు ఆఫీసర్ సోమయ్య , ఖదీర్, ఆశకార్యకర్తలు అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పీలు ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే ఫైర్ అలారంను ఉపయోగించాలి



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 18 మనం న్యూస్:** షాపింగ్ మాళ్ళాలో అగ్ని ప్రమాదం గుర్తించినట్లైయితే వెంటనే అక్కడి సిబ్బంది ఫైర్ అలారాన్ని ఉపయోగించాలని, పై అంతస్తులలో ఉన్నవారు వెంటనే అలెర్ట్ కావాలని అక్కడినుండి బయటకు రావాలని అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా పట్టణంలోని విశాల్ మార్ట్, పలు చోట్ల ప్రజలకు, షాపింగ్ దుకాణు సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజలు ఏదైన షాపింగ్ మాల్‌కు వెళ్లినప్పుడు ప్రప్రథమంగా ఎమర్జెన్సీ ఎగ్జిట్ ఎటువైపు ఉన్నదో తెలుసుకోవాలని, మాల్స్‌కు వెళ్ల తరుణంలో ఎల్లప్పుడు మెట్ల మార్గాన్నే ఉపయోగించాలని, ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్స్ అవసరమైన చోట్ల షాపింగ్ మాల్ యజమాన్యం ఉంచాలని సూచించారు. ప్లేమ్ ప్రూఫ్ మోటర్ స్పార్క్ స్విచ్‌లను మాత్రమే ఉపయోగించాలని, అదేవిధంగా అగ్ని ప్రమాధం జరిగినపుడు వెంటనే 101కు కాల్ చేయాలని సూచించారు. అనంతరం కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది యాదగిరి, జానయ్య, శంకర్, ప్రవీణ్, సత్యనారాయణ, రాకేష్, శ్రీధర్, వరప్రసాద్, షాపింగ్ మాల్ సిబ్బంది తదితరులుపాల్గోన్నారు

# రీజనల్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ మార్చాలి

**– బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి**




**భువనగిరి, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
సన్న, చిన్న కారు రైతుల పొట్టకొట్టె రీజనల్ రింగురోడ్డు అలైన్మెంట్ను మార్చాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్ – వరంగల్ జాతీయ రహదారి రాయగిరి వద్ద రోడ్డుని దిగ్బంధించి ట్రిపుల్ ఆర్ భూ బాధిత రైతులతో కలిసి రాస్తారోకో చేపట్టిన గూడూరు నారాయణరెడ్డిని పోలీసులు అరెస్టు చేసి భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. గూడూరు నారాయణరెడ్డి అరెస్ట్ ని నిరసిస్తూ భూ బాధిత రైతులు కలెక్టరేట్ గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. తదనంతరం పోలీస్ స్టేషన్ నుండి నారాయణ రెడ్డి కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి త్రిబుల్ ఆర్ భూ బాధిత రైతులతో కలిసి వెళ్లి త్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ మార్చాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి, వలిగొండ మండలాల్లోని రాయగిరి, తుక్క పురం, గౌస్ నగర్, ఎర్రంబెల్లి, ప్రొద్దుటూరు, గోకారం, వర్కట్ పల్లి గ్రామాల్లో త్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న భూ బాధిత రైతులను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పట్టించుకోవడం లేదని,త్రిబుల్ ఆర్ పాత అలైన్ మెంట్ చౌటుప్పల్, మోటకొండూరు, రాజపేట తదితర గ్రామాల గుండా ఉన్నదాన్ని మార్చి బడా కార్పొరేట్, ప్రజా ప్రతినిధుల, రియల్టర్ల భూములను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని,ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి తన వ్యాపారాలు తప్ప ప్రజల బాధలు పట్టించుకోవడం లేదని, రైతులకు ఉన్న కొద్ది భూమి కూడా పోతే రైతులు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని వెంటనే అలైన్ మెంట్ మార్చి భూ బాధిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాకర్ గౌడ్, వెంకటయ్య,అవుషెట్టి పాండు, నారి వెంకటేశ్, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడెపు లింగయ్య, నడ్డి రామచంద్రయ్యల కుటుంబాలను ఓదార్చిన జైవీర్‌రెడ్డి



**హాలియా, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
ఆడెపు లింగయ్య మరియు నడ్డి రామచంద్రయ్య కుటుంబాలను ఓదార్చిన రాష్ట్ర యువ నాయకుడు కుందూరు జైవీర్ రెడ్డి గారు. పులిమామిడి గ్రామ సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఆడెపు లింగయ్య ఏప్రిల్ 10వ తారీఖున మరణించినటువంటి ఆడెపు లింగయ్య కుటుంబాన్ని పరామర్శించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులు ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి గారు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాలే సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దుర్గమ్మ , గ్రామ శాఖ అధ్యక్షులు మాలే జాన్ రెడ్డి , ఆడపు కొండయ్య, పరమేష్, దుర్గయ్య, కొల్లు వెంకట్ రెడ్డి, బొమ్మ పాల రాములు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**– పల్లెపల్లెకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు – ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**



**చింతలపాలెం,ఏప్రిల్18,మనంన్యూస్ః**
అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని దేశం యావత్ తెలంగాణ రాష్ట్ర పథకాలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కతనిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మల్లారెడ్డిగూడెంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం జరిగింది. కళాకారుల, గిరిజన సాంప్రదాయ నృత్యాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై సవతిప్రేమ చూపిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలని నిర్వీర్యం చేస్తూ దేశ సంపదను ఆదాని, అంబానీలకు మోడీ దోచిపెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వైపు దేశం యావత్ చూస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను పల్లెపల్లెన ప్రతిఇంటికి తీసుకెళ్ళాలన్నారు. కాళేశ్వరం తరువాత అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పనులు రూ. 1900కోట్ల రూపాయలతో ముక్త్యాల, జాన్‌పహాడ్ ఎత్తిపోతల పథకాలు, రూ. 700కోట్లలతో కాల్వల ఆధునికరణ, గేట్లు లైనింగ్ పనులు చేపట్టి ప్రతి ఏకరానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిధులు మంజూరు చేశారన్నారు. కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి బలమని తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీ అని కాంగ్రెస్, బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ. 3500 కోట్ల రూపాయలతో మూడున్నర సంవత్సరాల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టెలిమెట్రీ కేంద్రాలను పరిశీలించిన కెఆర్‌ఎంబి బృందం



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :**
కృష్ణా నది యాజమాన్య బోర్డు మంగళవారం నాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని టెలిమెట్రీ కేంద్రాలను ,కుడి కాలువ ను సందర్శించి పరిశీలించారు. కే ఆర్ ఎం బి చైర్మన్ శివానందన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం నాగార్జునసాగర్ చేరుకున్న ఈ బృందం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాము, స్పిల్ వే మరమత్తు పనులను పరిశీలించారు. మంగళ వారం నాడు ప్రధాన డ్యామ్ కు పక్కనే ఉన్న డైవర్షన్ టన్నల్ పై ఏర్పాటుచేసిన టెలిమెట్రీ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు . అనంతరం కుడికాలువ ప్రధాన ద్వారం, దానితోపాటు కుడికాలువ పై ఏర్పాటు చేసిన టెలిమెట్రీ కేంద్రాన్ని సందర్శించి ఎంత మేరకు నీరు వెళ్తుంది అనే దానిని పరిశీలించారు.. తరువాత టెల్ పాండ్ ప్రాజెక్టును సందర్శించారు. వీరితోపాటు కే ఆర్ ఎం బి సభ్యులు అజయ్ కుమార్ గుప్తా రెండు తెలుగు రాష్ట్రాల ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# బిజెపి కో హటావ్ దేశ్ కో బచావో

**– సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు**
**– యాదగిరిగుట్టలో సిపిఐ మోటార్ సైకిల్ యాత్ర ప్రారంభం**

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 18 (మనం న్యూస్):**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో కీ,శే కామ్రేడ్ గోద యాదగిరి స్మారక స్థూపం నుండి మోటార్ సైకిల్ యాత్రను సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నియంత తరహా పాలను అవలంబిస్తూ దేశంలో అధిక రాజకీయ సామాజిక స్వేచ్ఛ పౌర హక్కులను కాలరాస్తూ లౌకిక వ్యవస్థను ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జాతీయ సంపదను గుజరాతి కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నంలో ప్రైవేటీకరణకు పాల్పడుతున్నారు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 14 ఏప్రిల్ నుండి మే 14 వరకు దేశవ్యాప్తంగా కార్యక్రమానికి పిలుపునిచ్చిందన్నారు. దేశంలో బిజెపి కో అటావో దేశ్ కో బచావో అనే నినాదంతో సిపిఐ యాత్ర కొనసాగుతుందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని నేటికీ డబుల్ బెడ్రూంలు,అర్హులకు రేషన్ కార్డులు, పెన్షన్లు,దళితులకు మూడెకరాలు, నిరుద్యోగ భృతి ఊసే లేదన్నారు. ఈ రెండు ప్రభుత్వాలు అధికార దాహంతో తప్ప ప్రజా పరిపాలన యోగం కోసం పనిచేయడం లేదని విమర్శించారు. అందుకే ఇంటింటికి సిపిఐ కార్యక్రమం చేత ప్రజలను చైతన్యం చేసి ప్రజాస్వామ్య మద్య మైనటువంటి సిపిఐ పిలిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, చెక్క వెంకటేష్, ఏషాల అశోక్ ఉప్పల ముత్యాలు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ మండల కార్యదర్శి జిల్లా జానకిరాములు సహాయ కార్యదర్శిలు పేరబోయిన మహేందర్, కల్లపల్లి మహేందర్, మున్సిపల్ కౌన్సిలర్ దండబోయిన అనిల్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య మండల కార్యవర్గ సభ్యులు బబ్బూరి నాగయ్య పేరబోయిన బంగారి, రాయగిరి బాలకిషన్, అరే పుష్ప, మునుగుంట్ల నరసమ్మ, గోపగాని రాజు, మాటూరు మల్లయ్య, హేమలత, సబిత,రాజు పెంటయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ తోఫా పంపిణీ



**హుజూర్‌నగర్,ఏప్రిల్18,మనంన్యూస్ః**
మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో రంజాన్ మాసం సందర్భంగా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న తోఫాను ముస్లీం సోదరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ ప్రధానకార్యదర్శి మహమ్మద్ మునీర్, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మి, సదర్‌ఇస్మాయిల్, కమిటీ సభ్యులు, అబ్దుల్‌నబీ, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర బోర్డర్‌ల వద్ద చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలి

**సూర్యాపేట ఏప్రిల్ 18 మనం ప్రతినిధి:** రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతున్నందున అంతరాష్ట్ర బోర్డర్ కలిగిన జిల్లాలు చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని రాష్ట్ర డిజిపి అంజనీ కుమార్ కమీషనరేట్లు, జిల్లాల పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రానికి ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా చెక్ పోస్ట్‌ల వద్ద పగలు రాత్రి అప్రమత్తంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. అక్రమంగా కల్తి మద్యం రాష్ట్రంలోకి రాకుండా పని చేయాలని, పోయిన, దొంగలించిన మొబైల్ ఫోన్‌లను వినియోగదారులు గుర్తించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందుబాటులోకి తీసుకొచ్చిన సిఈఐఆర్ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...... ఇతర రాష్ట్రాల నుండి ధాన రాకుండా చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సివిల్ సప్లై, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయంతో కలిసి



పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ ఎస్ మోహన్‌రావు, ఎక్సైజ్ సూపరింటెంట్ అనిత, డీఎస్పీలు నాగభూషణం, వెంకటేశ్వర్‌రెడ్డి, రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**– ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి**

**వలిగొండ, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** ముస్లిం మైనార్టీల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు వలిగొండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మంగళవారం ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ముస్లిం మైనార్టీలను ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముస్లిం మైనార్టీల అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఆయన అన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏటా మైనార్టీలకు రంజాన్ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అంతేగాక మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కూడా ఎంతో తోడ్పడుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా



ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాత రాజు ఉమా బాల నరసింహ, స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోద, పల్లెర్ల భాగ్యమ్మ, తహసిల్దార్ గణేష్ నాయక్, ఎంపీడీవో గీతారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంక్షేమ పథకాలు ఆదర్శం

– 2వ విడత కంటివెలుగు కార్యక్రమం ప్రారంభం
– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**గరిడేపల్లి,ఏప్రిల్18,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కట్టవారిగూడెం గ్రామంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రారంభించారు. అన ంతరం గ్రామపంచాయితీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాయని కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వృద్ధుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళ అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వార్డుల వారిగా నిర్వహిస్తున్న



కంటివెలుగు శిబిరాల్లో దృష్టిలోపం ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆరోగ్యసిబ్బంది, నాయకులు, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ ఫారెస్ట్ సంయుక్త సమావేశం

**హుజూర్‌నగర్, ఏప్రిల్18, మనంన్యూస్:** ఆర్డివో కార్యాలయంలో మంగళవారం ఆర్డివో వెంకారెడ్డి అధ్యక్షతన రెవిన్యూ, ఫారెస్ట్ అధికారులతో పోడుభ ూములు సంబంధిత అంశాలపై సమీక్ష సమావేశం



జరిగింది. ఈ సమావేశంలో ఆర్డివో వెంక ారెడ్డి మాట్లాడుతూ... పోడుభూములకు సంబంధించిన స్వీకరించిన దరఖాస్తుల నందు గ్రామసభల ద్వారా 2,262 దరఖాస్తులకు 5,575 ఏకరాలకు ఆమోదించడం జరిగింది. ఇట్టి గ్రామసభలు ఆమోదించిన దరఖాస్తుల నుండి సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ మరియు డిస్టిక్ లెవెల్ కమిటీ 84దరఖాస్తులను 83.37ఏకరాలను ఆమోదించడం జరిగింది. 2008-2009లో పోడుభూముల దరఖాస్తులు స్వీకరణ జరిగినప్పుడు 71దరఖాస్తులు 88.08ఏకరాలను ఆమోదించడం జరిగిందని తెలిపారు. ఈ రెవిన్యూ ఫారెస్ట్ సంయుక్త మీటింగ్ నందు సబ్ డివిజనల్ లెవెల్ కమిటీ మరియు డిస్టిక్ లెవెల్‌కమిటీ ఆమోదించిన 84దరఖాస్తులు మరియు 83.37ఏకరాల భూమి కాకుండా ఇంకా మిగిలిన దరఖాస్తుల నుండి అర్హత కలిగిన వారు ఎంతోమంది ఉన్నారని చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యుఓ, ఎఫ్ఆర్‌వో, మేళ్ళచెర్వు, మఠంపల్లి, పాలకీడు,చింతలపాలెం తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పాలకీడు,ఏప్రిల్18,మనంన్యూస్: మండల పరిధిలోని శూన్యపహడ్ గ్రామంలో పాలకీడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేంద్ర శ్రీధర్, ఎంపీపీ భూక్య గోపాల్‌నాయక్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు పండించిన ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, అగ్రికల్చర్ ఏఓ , రైతు సంఘం అధ్యక్షులు దేవిరెడ్డి వెంకటరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ యరెడ్ల సత్యనారాయణరెడ్డి, ఎంపిటీసీలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డుమెంబర్లు, పాలకీడు మండల సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**గుండాల, ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం పై రికార్డులను పరిశీలించారు అనంతరం మండలంలోని మరిపడిగా గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హైమావతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలంతా కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 18 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు పథకాన్ని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ తెలిపారు. మంగళవారం పట్టణంలోని 23వ వార్డు కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య శిబిరాన్ని కౌన్సిలర్ వల్దాస్ సౌమ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పెద్ద ఆసుపత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటివెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. విద్యుత్ శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులలో కంటివెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొల్లెద్దు దశరథ, అయ్యన్న, ప్రవీణ్, శంకర్, కంటివెలుగు టీం తదితరులు పాల్గొన్నారు.



# డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం

**హుజూర్ నగర్,ఏప్రిల్18,మనంన్యూస్:** హుజూర్‌నగర్ పట్టణంలోని ఒ ప్రైవేట్ ఆసుపత్రిలో గర్భిణంచి ఆపరేషన్‌కు ఏ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా మంగళవారం డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావుకు తెలుపగా తక్షణమే స్పందించి దోనర్ ఎస్‌కే.బాబుతో మాట్లాడి హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు బాబును అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు.



# వైభవంగా దత్తాత్రేయ గాయత్రి హవనము

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 18 (మనం న్యూస్ ):** యాదగిరిగుట్టలో మంగళవారం అఖండనామ ఆశ్రమ పీఠాధిపతి ప్రసన్న కృష్ణ దాస్ ప్రభూజీ ఆధ్వర్యంలో జరుగుతున్న అక్షయ సువర్ణ లక్ష్మీనారాయణ మహాయజ్ఞం 23వ రోజుకు చేరుకుంది. 23వ రోజు దత్తాత్రేయ గాయత్రి హవనము పూజలు నిర్వహించారు. అఖండ హరినామ దీక్ష భగవద్గీత ప్రవచనాలు యాదాద్రి గిరిప్రదక్షిణ నామ సంకీర్తన పాదయాత్ర కార్యక్రమాలు చేపట్టారు. మనశ్శాంతి, భక్తి, ఆధ్యాత్మిక రంగాలలో విజయం, కుటుంబంలో క్షేమం, సర్వ ఐశ్వర్య ప్రాప్తి లభించును. రాత్రి సంధ్యా హారతి శయన హారతి మహా ప్రసాదం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వామీజీలు, మాతాజీలు మాత మధు మంజరి దేవి, నాగమణి స్వామి మఠాధిపతులు, పీఠాధిపతులు, వివిధ భజన మండలి వాళ్లు, భక్తులు, పాల్గొన్నారు.



# పజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 18 మనం న్యూస్:** వేసవి కాలంలో బాటసారుల దాహార్తిని తీర్చడం కొరకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు శనగాని రాంబాబు గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో మణి ఆర్మో సిస్టమ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వేసవి తాపం తీవ్రంగా ఉన్నందున మంచినీరు, మజ్జిగలాంటివి అధికంగా సేవించాలని, తప్పని పరిస్థితులలో బయటికి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సాజిద్ ఖాన్, జ్యోతి కరుణాకర్, రమేష్, రవి, శ్రీను, ఉయ్యాల లింగయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

